## నవ సమాజానికి

# నిర్మాతలు గురువులే

### పూర్వ విద్యార్థుల సభలో పముఖ పల్మనాలజిస్ట్ డా.వరికూటి సుబ్బారావు



**వనం నాగయ్య, కెరటం న్యూస్**

నవ సమాజ నిర్మాణంలో గురువులే కీలక సూత్రదారులనీ, దేశానికి ఉత్తమ పౌరసమాజాన్ని అందించే గురుతర బాధ్యత ఒక్క గురువులపైనే ఉందని ప్రముఖ పల్మనాలజిస్టు, ఖమ్మంలోని మోర్తాల వెంకటరెడ్డి కాంప్లెక్స్‌లోని శ్రీ లక్ష్మీ మాధవ చెస్ట్, న్యూరో, జనరల్ హాస్పిటల్ వైద్యులు డా.వరికూటి సుబ్బారావు అన్నారు. మధిరలోని తేళ్ల వసంతయ్య స్మారక ప్రభుత్వోన్నత పాఠశాలలో 45వ వార్షికోత్సవ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మధిర శాసనసభ్యులు మల్లు భట్టివిక్రమార్క సతీమణి మల్లు నందిని తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డా.వరికూటి సుబ్బారావు మాట్లాడుతూ.. గురు బ్రహ్మ, గురు విష్ణు, గురుదేవో మహేశ్వర: గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమ: అంటే గురువే బ్రహ్మ, విష్ణువు, సాక్షాత్తూ పరబ్రహ్మగా మన కండ్ల ముందు కదలాడే దేవుళ్లుగా మనం భావించాలన్నారు. ఎందుకంటే తల్లిదండ్రుల తర్వాత సమాజంలో గురువుదే అత్యంత ప్రధానమైన స్థానమని అన్నారు. అక్షరాలు దిద్దించే అమ్మే మన గురువనీ, నడక నేర్పి నడత దిద్దే నాన్నే గురువనీ, అమ్మానాన్నల తత్వం

## నేడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో

# పొంగులేటి పర్యటన



**వనం నాగయ్య, కెరటం న్యూస్**

ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో శుక్రవారం పర్యటించనున్నారు. ఈ మేరకు పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్చార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా పాలేరు, ఖమ్మం, కొత్తగూడెం నియోజక వర్గాల్లోని పలు మండలాలను సందర్శిస్తా నన్నారు. ఆయా ప్రాంతాల్లో జరిగే శుభకార్యక్రమాలకు హాజరు కావడంతో పాటు పలు బాధిత కుటుంబాలను పరామర్శిస్తారని తెలిపారు. కావున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## రేపు 'విజయ' కాలేజీలో

### వివరాలు వెల్లడించిన కాలేజీ వైస్ చైర్మన్ విజయలక్ష్మి

# మెగా జాబ్ మేళా

**రేపు విజయ ఇంజనీరింగ్ కాలేజీలో మెగా జాబ్ ఫెయిర్**
**ముఖ్యఅతిథులుగా మంత్రి పువ్వాడ అజయ్, ఎంపీలు నామ, వద్దిరాజు, ఎమ్మెల్యే సండ్ర హాజరు**
**40కిపైగా కంపెనీల ప్రతినిధుల హాజరు..**
**3000 ఉద్యోగాల భర్తీకి ఇంటర్వ్యూలు**
**వివరాలు వెల్లడించిన విజయ ఇంజనీరింగ్ కళాశాల వైస్ చైర్ పర్సన్ విజయలక్ష్మి కిరణ్ కుమార్**

**ఖమ్మం, కెరటం న్యూస్**

విజయ ఇంజనీరింగ్ కాలేజీలో జేఎన్టీయూహెచ్ ఆధ్వర్యంలో మెగా జాబ్ ఫెయిర్ రేపు(మార్చి04)న యూనివర్సిటీ, ఇండస్ట్రీ, ఇంటరాక్షన్, సెంటర్, జేఎన్టీయూహెచ్ హైదరాబాద్ వారిచే నిపుణ, సేవా, హెచ్ ఆర్ కో, ఎస్ఆర్ఎన్ కంపెనీ తదితరులు సంయుక్తగా స్థానిక విజయ ఇంజనీరింగ్ కాలేజీలో మెగా జాబ్ ఫెయిర్ నిర్వహిస్తున్నట్టుగా విజయ ఇంజనీరింగ్ కళాశాల వైస్ చైర్పర్సన్ విజయలక్ష్మి కిరణ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జేఎన్టీయూహెచ్ యూఐఐసీ నిర్వహించే ఈ జాబ్ ఫెయిర్లో 2020, 21, 22, 23సంవత్సరాలలో డిగ్రీ పొందిన వారు, ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు బీటెక్, ఎంటెక్, ఎంబీఏ, బీ ఫార్మసీ, ఎం ఫార్మసీ, నర్సింగ్తో పాటు ఏదేనీ డిగ్రీ అర్హత కలిగిన యువతీ యువకులు పాల్గొనవచ్చని తెలిపారు. ఈ జాబ్ ఫెయిర్లో 40కి పైగా ఐటీ, ఐటీఈఎస్, మేనేజ్మెంట్, ఫార్మా, కోర్, బ్యాంకింగ్, ఫైనాన్స్, హెల్త్ కేర్, హాస్పిటాలిటీ రంగాలకు చెందిన పలు కంపెనీలు దాదాపు మూడు వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసేందుకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. దీనిలో పాల్గొన దలిచిన వారికి ఎలాంటి రిజిస్ట్రేషన్ రుసుము లేదని వైస్ చైర్పర్సన్ విజయలక్ష్మి తెలిపారు. శనివారం ఉదయం 9గంటలకు విజయ ఇంజనీరింగ్ కాలేజీలో ప్రారంభమయ్యే ఈ జాబ్ ఫెయిర్ ప్రారంభ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్కుమార్, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, జేఎన్టీయూహెచ్, యూనివర్సిటీ ఇండస్ట్రీ ఇంటరాక్షన్ సెంటర్ డైరెక్టర్, డిప్యూటీ డైరెక్టర్ పాల్గొంటారని ఆమె తెలిపారు. మరిన్ని వివరాలకు నిర్వాహకులు 9032586124, 9059186124 నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు. ఖమ్మం, ఇతర జిల్లాల్లోని నిరుద్యోగ యువతీయువకులకు ఇది చక్కని అవకాశమనీ, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.